తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం,21.04.2024 పేజీలు : 08
Follow :



## ఘనంగా టీడీపీ అధినేత జన్మదిన వేడుకలు

టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశం గర్వించదగ్గ ఉత్తమ నాయకుడు చంద్రబాబు నాయుడని కొనియాడారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం, ఎడ్ల వెంకటయ్య మానకొండూర్ ఇంచార్జీ , రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి సాయిల్ల రాజ మల్లయ్య, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సందబోయిన రాజేశం, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తీగుట్ల రమేష్ , నగర శాఖ అధ్యక్షుడు రొడ్డ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు హైయగ్రీవా చారి,పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోలుమల్ల సదానందం, పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తాటికొండ శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్, వెలుముల్ల లక్ష్మణరావు, సాన రామేశ్వర్ రెడ్డి, భారతి, బుర్ర రామచంద్రం గౌడ్, మేకల రాజ మల్లయ్య, భోగ సీతయ్య, ఉప్పు నారాయణ, వెల్ముల రాజేశం,దేశ నరేందర్ దత్తు, కృష్ణ కుంభాకార, తదితర నాయకులు పాల్గొన్నారు.

– కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి)



## దళారుల దగా..

### ధాన్యం తూకం లో మోసం.. ఆందోళన వ్యక్తం చేసిన రైతులు

మండలంలోని మర్తనపేటలోగల సరస్వతిరైస్ మిల్లులో వేబ్రిడ్జిలో ధాన్యం తూకంలో అవకతవకలు జరుగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన మహేశ్ అనే రైతు ధాన్యాన్ని మిల్లులో విక్రయిం చేందుకు శుక్రవారం తీసుకెళ్లాడు. నాలుగు ట్రాక్టర్లతో తీసుకెళ్లగా మొత్తం 65 క్వింటాల్లకు గానూ 49 క్వింటాళ్ల ధాన్యం చూపించింది.దీనిపై నిర్వాహకులను బాధిత రైతు ప్రశ్నించగా దురుసుగా ప్రవర్తించారని వాపోయాడు. దీంతో మరికొందరు రైతులు మిల్లు నిర్వాహలను ప్రశ్నించగా సీసీ పుటేజీ పరిశీలించి తప్పు జరిగిందని ఒప్పుకొని రైతుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేశారు. ఇలా ఎంతమంది రైతులను మోసం చేస్తున్నారో నని రైతులు వాపోతున్నారు.దీనిపై సంభందిత ఉన్నతాధికా రులు స్పందించి మిల్లుపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


కోనరావుపేట(జనంసాక్షి):

## రక్తదానంలో ఆదర్శం.. ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేత ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన యశోద కాలు ఆపరేషన్

మిగతా 2లో..



## కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమం

### బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బోధన్ ఎంపీపీ

**బోధన్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ సారథ్యంలోనే ప్రజా సంక్షేమ పాలన అందుతుందని మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి రాజేశ్వర్ దంపతులు, భవానీపేట్ మాజీ సర్పంచ్ పల్లెంపాటి. కృష్ణ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ రాష్ట్రంలో అవినీతి పాలన చేశారని, పనికిరాని ప్రాజెక్టులతో కోట్ల రూపాయలు కూడాగట్టారని మండిపడ్డారు. ఆనాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బోధన్ ఎంపిపి బుద్దె సావిత్రి రాజేశ్వర్ దంపతులతో పాటు వారి కార్యకర్తలు, అనుచరులు పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాహెర్ బిన్ హందాన్, టి పి సి సి డెలిగేట్ గంగాశంకర్, మందర్న రవి, డి.నాగేశ్వర్ రావు, గణపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, పల్లెంపాటి కృష్ణ, ఇళ్తేపు రమేష్, కేజీ గంగారాంతో పాటు సాలూర బోధన్ మండలాలకు చెందిన 100 మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు బీజేపీ చేసిందేమీ లేదు

### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (జనంసాక్షి)**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం దేశంలో అధికారంలోకి వస్తాం.రాష్ట్రంలో ఎన్నికల వాగ్దానాలు చేసాం నెరవేర్చాం దేశంలో అధికారంలోకి వస్తాం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు చేస్తాం. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేద్దాం ఇంద్రమ్మ రాజ్యం తెద్దాం ప్రజా పాలన అందిద్దాం అని కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక మరియు కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ డిసిసి అధ్యక్షులు, కైలాశ్రీనివాసరావు .వేణుగోపాల్ రెడ్డి, పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత ఆగస్టు మాసంలో కాంగ్రెస్ పార్టీ రుణ మాఫీని అందిస్తుందన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల డాటా మా వద్ద ఉంది ఎన్నికలు కాగానే వారి అకౌంట్లో డబ్బులు వేస్తామన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు లకు, ప్రజలకు చేసిందేమి లేదని పేర్కొన్నారు.గత ఎన్నికల సమయంలో బీజేపీ నిరుద్యోగులకు ఉద్యోగాలకు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కల్పించలేదన్నారు.కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్.న్యాయ్ 25 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయ స్తంభాలపై దృష్టి సారిస్తుంది. ఈ స్తంభాలలో యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్,,హిస్సేదారి న్యాయ్, ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో యువతకు ఉపాధి హక్కు, హామీని ఇస్తుందని పరీక్షలలో పేపర్ లీక్‌లకు కఠినమైన శిక్షను ప్రతిపాదిస్తుందని. అదనంగా, ఇది కనీస మద్దతు ధర, కుల ఆధారిత జనాభా గణన సమాజంలోని అట్టడుగు వర్గాలకు సంక్షేమ చర్యల కోసం చట్టపరమైన హామీని తప్పకుండా అమలు చేస్తుందన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, అదే విధంగాపార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.జహీరాబాద్ పార్లమెంట్ కాం గ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలి పించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్ల మెంట్ ఎన్నికల తర్వాత కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు.సురేష్ షట్కార్ మాట్లాడుతూ శ్రీరాముని మొక్కుదాం బిజెపి పార్టీని తరిమికొడ దామని,కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలంటే బీజేపీ అన్ని రంగాల్లో విఫలమైందని,ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు, ఇస్తామని ఇవ్వలేదన్నారు. పెట్రోలు లీటరుకు రూ. 35, ఇస్తామని ఇవ్వలేదని,మహిళల రక్షణ ఇంకా భద్రత, కల్పిస్తామని కల్పించలేదన్నారు.నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, విఫల మైందని,అదాని అంబాని, లాంటి క్రోనీ క్యాపిటలిస్టులను పెంచి పోషించిందన్నారు .న్యాయవ్యవస్థకు ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వం నియంతృత్వం తోపాలించడం రాజకీయాలను నేరస్థులు, రేపిస్టులు ఇంకా అవినీతి నేతలతో నింపడం, బిజెపి చేసిందన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేస్తుందని. అందర్నీ సమానంగా చూస్తుందని సుపరిపాలన అందిస్తుందన్నారు. కావున కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.





## యువతి వివాహానికి ఆర్థిక సాయం అందజేత

**కమాన్‌పూర్(జనంసాక్షి) :** కమాన్ పూర్ మండల కేంద్రం లోని ఇస్లాం నగర్ కు చెందిన పేద అమ్మాయి సానియా పెండ్లికి 24 వేల రూపాయలను సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ ఆధ్వర్యంలో అందజేశారు. తమ కూతురు వివాహానికి సహాయం చేయవలసిందిగా సానియా తల్లి కోరగా దీంతో జబ్బార్ ఖాన్ తమ బంధుమిత్రుల సహాయంతో 24 వేల రూపాయలను జమ చేశారు. ఈనెల 21న పెళ్లి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో డబ్బులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షౌకత్ ఖాన్ లల్లు బాబా సయ్యద్ నజీబ్ అఫ్జల్ దావూద్ అస్గర్ సలీం మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడిగా కొమురయ్య గౌడ్

**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సమావేశం పెద్దపల్లి నందన గార్డెన్ లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పడాల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొంగొని సదయ్య గౌడ్ లను రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ నియమించారు. ఈసందర్భంగా నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను పూలమాలలు, శాలువాలతో సంఘం నాయకులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం పడాల కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ సంఘం నాయకుల సహకారంతో అన్ని గీత కార్మిక సంఘాలను కలుపుకొని త్వరలో జిల్లా సంఘంతో పాటు అనుబంధ సంఘాల ఎన్నిక పూర్తి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులు సింగం సత్తయ్య గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, ముత్యం శంకర్ గౌడ్, తాళ్లపల్లి లింగయ్య గౌడ్, బాలసాని వెంకటేశం గౌడ్, గంగాధరి రమేష్ గౌడ్, వివిధ మండలాలకు చెందిన ముఖ్య గౌడ నేతలు పాల్గొన్నారు.

## యువకుని మృతి..

**గోదావరిఖని(జనంసాక్షి) :** గోదావరిఖని విద్యారణ్యపురి చెందిన గాలిపెల్లి తిరుపతి సింగరేణి కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్నారు.తిరుపతికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానం.తిరుపతి చిన్న కొడుకు గాలిపెల్లి జయవర్ధన్ (24) ఐటిఐ వరకు చదువుకొని ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు.జయవర్ధన్ గత సంవత్సరం కిందట తన మిత్రుడు అభిలాష్‌కు మధ్యవర్తిగా ఉండి రాము అనే అతని వద్ద లక్ష రూపాయలు ఇప్పించగా, అందుకు అభిలాస్ రూపాయలు 80,000 తిరిగి చెల్లించాడు.గత రెండు నెలల కిందట మృతుడు జయవర్ధన్ లోన్ ఆప్ ద్వారా 31,000 తీసుకున్నాడు. అనంతరం మృతులు జయవర్ధన్ తను తీసుకున్న డబ్బులు విషయం తన తండ్రి తిరుపతికి తెలిపారు.కానీ మృతులు జయవర్ధన్ తేదీ 19, రాత్రి 8:20 ప్రాంతంలో తన ఇంట్లో ఎవరు లేని సమయంలో వంట రూమ్‌లో గల రేకుల షెడ్డులో ఉరేసుకోగా గమనించిన అతడి తల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న రాత్రి 9 గంటల 20 నిమిషాల ప్రాంతంలో చనిపోయాడు అని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ టీ. శ్రీనివాస్ తెలిపారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కెరీర్ గైడెన్స్ వర్క్ షాప్

**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి):** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ భవన నిర్మాణ కార్మికశాఖ లో నమోదు అయిన కార్మికుల పిల్లలకు ఉచితంగా కెరీర్ గైడెన్స్ ,రెస్యూమ్ ప్రిపరేషన్ గురించి పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎపిపిసి ప్రాజెక్ట్ లీడ్ దాసరి రాజేంద్ర, ఎపిపిసి ప్రాజెక్ట్ ఇన్చార్జి డి. ప్రకాష్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా రాజేంద్ర మాట్లాడుతూ



యువతలో నైపుణ్యం కొరతను తీర్చడం కోసం 41 రకాల కంప్యూటర్ కోర్స్ లను యాప్ ద్వారా ఆన్లైన్ లో ఉచితంగా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి అవకాశలు కల్పిస్తుందని అన్నారు. ప్రకాష్ మాట్లాడుతూ ఈ శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశలు మెరుగు పరుచుకోవాలని అన్నారు. అనంతరం వారు 245 మంది విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.



## బోనమెత్తిన్న విజ్జన్న

**సుల్తానాబాద్(జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో మహాలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన లో భాగంగా శనివారం నిర్వహించిన పోచమ్మ బోనాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై బోనమెత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పోచమ్మ దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఉస్తెం గణేష్, ఉస్తెం రవీందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ యువ నాయకులు పురం రమణ, సిద్ధ తిరుపతి, గుర్రాల శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, సతీష్, కోట రంగారెడ్డి, పురం ప్రేమ్ చందర్ రావు, కుమార్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలపరిశీలన

**సుల్తానాబాద్(జనంసాక్షి):**మండలంలోని కనుకుల, రాముని పల్లి కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా సహకార అధికారి శ్రీ మాల పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ మాల మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ సువర్ణ కనుకుల ప్రాథమిక ప్రాపతి సహకార సంఘ సీఈవో బొంగొని శంకర్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ రద్దు చేయాలి

సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) : మండలంలోని గట్టేపల్లి గ్రామంలో ఇసుక క్వారీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇసుక క్వారీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్, మాజీ సర్పంచ్ నల్లవెల్లి రాజమౌళి, కోడి కనకయ్య, గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.



## పరిచయ సమావేశం..

**గోదావరిఖని(జనంసాక్షి) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ పరిచయ సమావేశం నేడు పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల అభ్యాసక సహాయ కేంద్ర కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు తెలిపారు.యూనివర్సిటీ కార్యకలాపాలతో పాటు విద్యార్థులకు తరగతులు, పరీక్షలు, ప్రాక్టికల్స్, నిర్వహణ విధి విధానాలు గురించి ఈ సమావేశంలో వివరిస్తామని తెలిపారు.పరీక్షల నిర్వహణ, మోడల్ పేపర్ల గురించి తెలియజేస్తామని పేర్కొన్నారు. యూనివర్సిటీ యూట్యూబ్ వెబ్ రేడియోతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి తెలుపుతామని వివరించారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

### ఏబీవీపీ ఆందోళన

**సుల్తానాబాద్(జనంసాక్షి):**మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఐ దాదాపు 30 మంది విద్యార్థులు అస్వస్థకు గురై 48 గంటలు గడుస్తున్న సంబంధిత ప్రిన్సిపాల్ పై చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ మండిపడుతూ ఏబీవీపీ నాయకులు శనివారం గురుకుల పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ హాస్టల్స్ విభాగం రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్, కన్వీనర్ రాసురి ప్రవీణ్ ఏబీవీపీ వింగ్ జిల్లా కన్వీనర్ విష్ణు భక్తుల రిషి సిద్ధార్థ వినయ్ అనిల్ వివేక్ పూర్ణచందర్ అభిషేక్ వేణుగోపాల్ హర్ష ప్రీతం చొప్పరి సిద్ధార్థ మాట్లాడుతూ, రాష్ట్రంలో సంక్షేమ పాఠశాలలు జైల్లకన్న హీనంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశ్నించారు. గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సరైన భోజనం అందించక విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఐ నరకయాతన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారువెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మీ ఓటే ప్రశ్నించే గొంతుగా కావాలి

**సుల్తానాబాద్(జనంసాక్షి):** హమ్ స్వచ్ఛంద సంస్థ, కరీంనగర్ ఆధ్వర్యంలో,నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి! కాని నా ఓటే నా ఆయుధం, అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది అని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఓటే ప్రశ్నించే గొంతుగా కావాలి అని,ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగల నాయకుడిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.మే 13 న ఓటు వేసి నిజాయితీగల నాయకుని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాక్షులు కొండకింది వేణుగోపాల్ శర్మ, జిల్లా రమణ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో ఆదర్శం.. ఈ ప్రభుత్వ ఉపాధ్యాయుడు

నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో సంగోజివాడి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న జమీల్ కి తెలియజేయడంతో వెంటనే స్పందించి 26వ సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేటు కోచింగ్ సెంటర్లు,సంఘాల ముసుగులో,చిట్టి వ్యాపారాలు,రియల్ ఎస్టేట్ వ్యాపారాలనూ చేస్తూ పాఠశాలలకు సక్రమంగా వెళ్లకుండా సమాజంలో చెడ్డ పేరును తీసుకువస్తుంటే,కొందరు ఉపాధ్యాయులు మాత్రం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం అభినందనీయమని అన్నారు.ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూనే కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడిగా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ కార్యదర్శిగా ఎంతో సామాజిక సేవలను నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జమీల్ కు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ పూర్వ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,కామారెడ్డి జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జితేష్ వి పాటిల్ తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారుడు వెంకటరమణ టెక్నీషియన్లు సంతోష్ జీవన్ వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కొప్పుల జన్మదిన వేడుకలు



పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన సందర్భంగా శనివారం పెద్దపల్లి స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో వీరాభిమానులు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొప్పుల ఈశ్వర్ వీరాభిమాని పేరుమండ్ల రవళి, ఎండి ఖాదర్, మొగిలి తిరుపతి, దర్శుల రవి, గడ్డం శ్యామ్, జునేది ఖాన్, శ్రీధర్ పటేల్,పోలవేణి నరేష్, అవుల జయరాజు, సంతోష్, కొంకటి తిరుపతి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజీనామా

**పెద్దపల్లి,ఏప్రిల్ 20 (జనంసాక్షి)**



తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం, తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీకి రాజీనామా చేస్తున్నట్లు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సన్నీ మాట్లాడుతూ ఇప్పటికే రాజీనామా లేఖను ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతంకు పంపించి ఆమోదించాలని కోరినట్లు తెలిపారు. 2001 నుంచి దళితుల సమస్యలపై ఉద్యమించానని, తెలంగాణ ఉద్యమంలోనూ జేఏసీలో కీలకపాత్ర పోషించినట్లు వివరించారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని, ఇన్నాళ్లు తనకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలు చట్టసభల్లోకి రాకుండా కుట్ర జరుగుతుందని, ఇక నుంచి మాదిగ జాతి యువతను చైతన్య పరిచి రాజ్యాధికారం కోసం మాదిగ శక్తి ద్వారానే కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## కుటుంబ పోషణ కోసమే రోడ్డుపై కూరగాయలు అమ్ముకొంటున్నాం



**శంకరపట్నం, ఏప్రిల్ 20(జనం సాక్షి)** :మా పొట్టన కొట్టవద్దు మా కుటుంబ జీవనోపాధి కరువవుతుంది కుటుంబ పోషణ కోసమే రోడ్డుపై కూరగాయలు అమ్ముకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నామని కేశవపట్నం గ్రామానికి చెందిన జాతీయ రహదారిపై కూరగాయల విక్రయిస్తున్న మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత మహిళలు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేంద్రంలోని కేశవపట్నంలో గత కొన్ని ఏళ్ల నుండి, జాతీయ రహదారి పైన గత కొన్ని ఏళ్ల పై ఇతర దుకాణాల ముందు చిన్నగా కూరగాయల దుకాణాలు పెట్టుకొని మా కుటుంబాలను పోషించుకుంటున్నామని ఇటీవల కేశవపట్నం గ్రామ పంచాయతీ అధికారులు మండల స్థాయి అధికారులు రోడ్డుపై విక్రయాలను కొనసాగించవద్దంటూ నోటీసులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల చర్యలతో తమ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందనితమకు ఎలాంటి చీర చర ఆస్తులు లేవని దినము కూరగాయలు విక్రయిస్తేనే తమకు జీవనోపాధి పొందడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమకు తగిన న్యాయం చేయాలని బాధ్యత మహిళలు కోరుతున్నారు.

## మొలంగూర్ లో డిఎల్పిఓ విచారణ



**శంకరపట్నం, ఏప్రిల్ 20 (జనం సాక్షి)**:ఓ ఇంటిని తప్పుడు ధృవపత్రాలను సమర్పించి గ్రామపంచాయతీ కార్యాలయంలో మార్పిడి చేసుకున్నారని బాధితుడు ఫిర్యాదు మేరకు శనివారం మొలంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కరీంనగర్ డిఎల్పిఓ ఎస్కే ఖలీల్ అహ్మద్ విచారణ నిర్వహించినట్లు ఎంపీ ఓ ఖాజా బషిరోద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని ఒకటవ వార్డులో ఓ ఇల్లును తప్పుడు గృహపత్రాలతో తమకు సమాచారం లేకుండా మార్కెట్ చేసుకున్నారని, ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా డిప్యూటీ పంచాయతీ అధికారి ఎస్కే జలీల్ క్షేత్రస్థాయి విచారణ చేసి పూర్తి సమాచారాన్ని సేకరించి జిల్లా కలెక్టర్ కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ ఎస్కేమోన్, మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు, మైనారిటీ నాయకులు ఖాజా కలీం, అఫ్జల్ బాధిత కుటుంబ సభ్యులు, కొనుగోలుదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ కార్యకర్త మృతి



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నివాసం ఉంటున్న వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మలోతు తేజ్యా నాయక్ (46) గుండెపోటుతో శనివారం తెల్లవారుజామున ఇంటి వద్ద అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయి మృతిచెందాడు. మండల కేంద్రములోని ఓ ప్రైవట్ ఆసుపత్రికి తేజ్యానాయక్‌ను తరలించగా వైద్యులు మృతిచెందాడని ధృవీకరించారు. దీంతో ఎర్రగడ్డ తండాలో విషాదం అలుముకుంది. మృతదేహాన్ని అతని స్వగ్రామమైన వీర్నపల్లి మండలం, ఎర్రగడ్డ తండా గ్రామపంచాయతీకి తరలించారు. తేజ్యానాయక్ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గత కొంతకాలంగా నివాసం ఉంటూ చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. అతనికి భార్య భారతి, కుమారుడు గంగాధర్, కూతురు సరితలు ఉన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా సందీప్



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షునిగా ఎడ్ల సందీప్ కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకేళ్లేందుకు కార్యకర్తలు సైనికుల పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లా, మండల గ్రామ కమిటీలు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి కిషన్, పందిర్ల పర్శరాములు, ఎనగందుల నరసింహాలు, గంట బాలగౌడ్, మీసం రాజాం, వెంకట్‌రెడ్డి, చందనం శివరామకృష్ణ, దోనుకుల కళ్యాణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు తూకాలు వేయాలి

### బిమాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్



**శంకరపట్నం, ఏప్రిల్ 20(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ధాన్యం కొనుగోలు తూకాలు వేయాలని టిపిసిసి సభ్యులు శంకరపట్నం మండల మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొనుగోలు చేసి ధాన్యాన్ని సేకరించాలని మండల పరిధిలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎలాంటి కోతలు లేకుండా దిగుమతి చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ప్రభుత్వ ఉత్తర్వులను పాటించి ధాన్యాన్ని నాణ్యత పరిమాణాన్ని పాటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకొని రైతులకు అండగా నిలవాలని సూచించారు. వాతావరణం మార్పుతో వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేదవంతంగా తూకం వేసి మిల్లర్లకు తరలించాలన్నారు. రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి శాఖ పరంగా చర్యలు తీసుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఇషాముద్దీన్, బీసీ సెల్ మండల అధక్షుడు నాంపల్లి తిరుపతి, రైతు సెల్ మండల అధ్యక్షుడు తుమ్మేటి రాజిరెడ్డి, నాయకులు కల్లపెల్లి రాజయ్య, గొడిశాల ప్రవీణ్, ఒంగోని శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో ఏకాంత సేవతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాల యంలో శనివారం ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు యాగ్నిక స్వామి మంగళాచార్యులు ప్రకటించారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర దత్తత దేవాలయమైన శ్రీసీతా రామ చంద్రస్వామి దేవాలయంలో ఈనెల 17 నుండి 20వ తేది శనివారంతో బ్రహ్మోత్సవాలు ముగియగా ఉదయం స్వామి వారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. పురవీధుల గుండా పెద్ద రథంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. భక్తులకు పొన్నాల రాములు అన్నదానం చేశారు. వ్రతానికి పూల ఆలంకరణ కోసం పంతం రామచంద్రం 16వేల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు.రథోత్సవంలో మహిళలు భజన పాటలతో నృత్యాలు చేశారు. ఆలయ కమిటి చైర్మన్ సూర నర్సయ్య మాట్లాడుతూ రాజరాజేశ్వర దేవస్థానం నుండి స్వామివారికి కళ్యాణం రోజు తలంబ్రాలు, వస్త్రాలు రావడం జరిగిందని అదే రోజు లడ్డూను వేలం పాట వేయగా 70వేల రూపాయలకు తోట దేవరాజు దక్కించుకున్నాడు. గ్రామ బలిఏకాంత సేవతో ఐదు రోజులుగా జరిగిన బ్రహ్మోత్సవాలు ముగియడం జరిగిందని అర్చకులు వేణుగోపాలచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నిమ్మ లక్ష్మి, దొమ్మాటి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, ఎంపిటిసి ఆపేరా సుల్తానా, నాయకులు నిమ్మ మల్లారెడ్డి, లింగాల అంజాగౌడ్, లద్దునూరి హనుమాన్లు, లక్ష్మారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లోన్ బంగారాన్ని తీసుకెళ్లిన భర్త పై కేసు

### మేనేజర్ పై కేసు నమోదు చేయాలని బాధితుల పిర్యాదు




**తెలంగాణ కేసరి, ఆర్మూర్, ఏప్రిల్ 20:** ఆర్మూర్ పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి భార్య దాత్రిక ప్రసన్నకు తెలియకుండా జిరాక్స్ పత్రాలను పెట్టి బంగారాన్ని తీసుకెళ్లిన భర్త ప్రవీణ్ కుమార్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన ధాత్రిక ప్రసన్నకు దిల్వార్ పూర్ కు చెందిన ప్రవీణ్ కుమార్ తో వివాహం జరిగింది. ఆర్థిక అవసరాల కోసం ప్రసన్న ఆర్మూర్ లోని ఐసిఐసిఐ బ్యాంకులో 12 తులాల 4 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి గోల్డ్ లోన్ కింద రూ. 4 లక్షల 86 వేల 500లు తీసుకుంది. ఆ తర్వాత విభేదాలతో భార్యాభర్తలు వేరువేరుగా ఉంటున్నారు. దీన్ని అవకాశంగా తీసుకున్న ప్రవీణ్ కుమార్ ఐసిఐసిఐ బ్యాంక్ లో జిరాక్స్ పత్రాలు పెట్టి, భార్య ఆసుపత్రిలో ఐసీయూలో ఉందని చెప్పి 12 తులాల 4 గ్రాముల బంగారాన్ని తీసుకెళ్లాడు. ఇటీవల ప్రసన్న బ్యాంకుకు వచ్చి గోల్డ్ లోన్ కింద తీసుకున్న బంగారం ఇవ్వాలని చెప్పడంతో అసలు విషయం తెలిసి హైరానా పడ్డది. తన వద్దనే గోల్డ్ లోన్ పత్రాలు, రశీదు ఉండగా బ్యాంక్ మేనేజర్ ఏ విధంగా బంగారాన్ని ఇచ్చారంటూ నిలదీసి ఆర్మూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ జరిపిన పోలీసులు ప్రసన్నకు తెలియకుండా ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి బంగారాన్ని తీసుకెళ్లడం నేరమని భావించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారుమేనేజర్ పై కేసు నమోదు చేయాలి..ఆర్మూర్ ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ తనకు తెలియకుండా బంగారాన్ని ఇచ్చినందున మేనేజర్ పై కేసు నమోదు చేయాలని బాధితురాలు ప్రసన్న చెప్పారు. గోల్డ్ లోన్ కింద తీసుకున్న డబ్బులకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలు రసీదు తన వద్ద ఉండగా మేనేజర్ ప్రవీణ్ కుమార్ కు ఏవిధంగా బంగారాన్ని ఇస్తాడని ఆమె ప్రశ్నించారు. తాను ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో బ్యాంక్ మేనేజర్ పై ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే పోలీసులు మాత్రం మేనేజర్ పై కేసు నమోదు చేయకుండా భర్త ప్రవీణ్ పై కేసు నమోదు చేశారని చెప్పారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బ్యాంకు మేనేజర్ పై కేసు నమోదు చేయాలని ఆమె కోరారు. బ్యాంక్ నుంచి విడిపించిన బంగారాన్ని ఆర్మూర్ లోనే గుట్టుగా విక్రయించి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

# బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ మార్పునకు నిర్ణయం

## బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** రామగుండం ఏరియా-1 ఏరియా జీడీకే.2వ గనిలో సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికులతో శనివారం మాట్లాడారు.సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న బదిలీ వర్కర్, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ఉండడం మూలాన భూగర్భ గనులలో డిపార్ట్‌మెంట్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో ఏండ్ల తరబడి సామాజిక భద్రత లేకుండా, యాజమాన్యాలు కనీసం గౌరవప్రదంగా పిలవ కుండా అవహేళన చేసుకుంటూ తోటి కార్మికులలో చిన్నచూపు చూస్తున్న యాజమాన్యాల వైఖరి మారాలని అనేక సంవత్సరాలుగా సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) యూనియన్ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామని గౌరవప్రదమైన డిసిగ్నేషన్ మార్పిడి చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.తుది నిర్ణయంగా ఫిబ్రవరి 6వ తేదీన జైసాల్మేర్ రాజస్థాన్ జరిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో ఏబీకేఎంఎస్-బీఎంఎస్ తరపున సుదీర్ఘంగా చర్చించి ఒక నిర్ణయం కుదిరిందని, బదిలీ వర్కర్ జనరల్ మజ్దూర్ డెసిగ్నేషన్ రద్దు చేస్తూ గౌరవప్రదమైన హోదా కల్పించటానికి నిర్ణయం జరిగిందని తెలిపారు. తదుపరి సమావేశంలో కార్మికులకు సామాజికంగా గౌరవప్రదమైన హోదా కల్పిస్తుందని, ఆర్థిక ప్రయోజనాలు అందించే విధంగా మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.ఏబీకేఎంఎస్-బీఎంఎస్ మండ రమకాంత్, ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్, ఆర్‌జీ-1 కార్యదర్శి సాయవేణి సతీష్, కార్యవర్గ సభ్యులుబోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, తాట్ల లక్ష్మయ్య, సంగాని సాంబయ్య, పింగిలి అజయ్‌కుమార్, ఆరెపల్లి వెంకటరాజం, బండి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి భవన్‌లో ఎమ్మెల్యే స్పీచ్‌తో దద్దరిల్లిన సభా ప్రాంగణం

## బీఆర్‌ఎస్-బీజేపీ సింగరేణిని ప్రైవేట్‌పరం చేస్తున్నాయి

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**రామగిరి, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** కార్మికుని చెమట చుక్కే నేడు దేశానికి కరెంటు రూపంలో కాంతి వస్తుందని, సింగరేణి కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వంశీకృష్ణను గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తాడని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మే నెల 13:2024న తెలంగాణ రాష్ట్రంలో పెద్దపల్లి ఎంపీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వర్గీయ దివంగత నాయకులు గడ్డం వెంకటస్వామి 'కాకా' వారసులు గడ్డం వంశీకృష్ణను ఆదరించండని, మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్ అన్నారు. ముఖ్యమంత్రి సీఎం ఆదేశానుసారం ఉప ముఖ్యమంత్రి భట్టి సహకారంతో మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో సింగరేణి కార్మిక నాయకులు జనక్‌ప్రసాద్ వేజ్ బోర్డు ఛైర్మన్‌గా కార్మికుల కష్టాల పక్షాన ప్రక్షాళన గావించేందుకు పోరాటం చేసే వ్యక్తి అని గుర్తు చేశారు.సింగరేణి కార్మికుల భవిష్యత్తు బంగారమయ్యే విధంగా మరిన్ని బొగ్గు బావుల ఏర్పాటుకు రూపకల్పన చేపట్టామన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా ఒక కోటి రూపాయలు అందించే చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని. సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగాల నియామక పత్రాలను అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.కార్మికుల చెమట చుక్క రూపంతో సంపాదించిన డబ్బులతో నెలకొల్పిన మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజ్ అని నామకరణం చేసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదన్నారు.సింగరేణి కార్మికునిగా మీలో ఒక్కడిగా నిరాడంబరంతో వ్యవహరించే డైనమిక్ ఆఫీసర్ బలరాం నాయక్ సిఎండిగా నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. సింగరేణి కార్మికుల గౌరవార్థం సింగరేణి కార్మికుని ప్రతిరూపాన్ని 10 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి బంగ్లా గ్యాలరీలో ఏర్పాటు చేశామన్నారు.సింగరేణి కార్మికుని సొంత ఇంటి కలను నెరవేరుస్తామన్నారు.సింగరేణి కార్మికుల ఇళ్లకు సంబంధించిన పట్టాలను త్వరలోనే అందజేస్తామన్నారు.సింగరేణి సంస్థలో వచ్చిన లాభాలను కార్మికులకు కూడా అందజేస్తామన్నారు.సింగరేణి కార్మికుని వేతనానికి సంబంధించిన టాక్స్‌ని ఎత్తివేస్తామన్నారు.సింగరేణి కార్మికుల కుటుంబాల యువకులకు, పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించేందుకు ట్రైనింగ్ సెంటర్‌ని త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు.కార్మికుల దగ్గర పైసలు వసూలు చేసి పనులు పెట్టి ఇస్తానని చెప్పిన కొప్పుల ఇవాళ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని బిఆర్ఎస్,బిజెపికి ఓటు వేస్తే దళారులకు ఓటు వేసినట్లేనని పేర్కొన్నారు.సింగరేణి కార్మిక క్షేత్రంలో కుర్చీ వేసుకొని కూర్చుంటానన్న కేసీఆర్ ఏనాడైనా కార్మికుల సమస్యల గురించి పట్టించుకున్నారా..అని బిఆర్ఎస్, బిజెపి తోడు దొంగలని, ఇటీవల జరిగిన ఎన్నికలలో రావణాసుర వద వలె ఎంత అంతమొందించిన మళ్లీ పుట్టుకు వచ్చినట్లు ఎంపీ ఎన్నికలు ఉన్నాయని మళ్లీ వస్తున్నారని తెలిపారు.

# నల్ల కరుణాకర్‌రెడ్డి (అపర్ణ)కు సేవామిత్ర అవార్డు



**గోదావరిఖని, ఏప్రిల్ 20, (జనంసాక్షి) :** గత మూడు దశాబ్దాలుగా మెడికల్ షాపు..హాస్పిటల్ మేనేజ్మెంట్ నిర్వహిస్తూ చాలా మంది పేదవారికి సహాయం చేస్తూ..ఆపదలో ఉన్న వారిని తన వంతు సహాయంగా ఆదుకుంటున్న నల్ల కరుణాకర్‌రెడ్డికి గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో చాలా మంచి సేవా తత్పరుడనే పేరు ఉంది. బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో సామాజిక సేవా నిర్వహిస్తున్న వారిని అవార్డులు ఇచ్చి సత్కరించడంలో భాగంగా నల్ల కరుణాకర్‌రెడ్డి సేవలను గుర్తించి బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవా మిత్ర అవార్డుతో ఘనంగా సన్మానించి సత్కరించింది.అవార్డు గ్రహీత నల్ల కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి నాకు తోచినంత సహాయం చేస్తానని, బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు గుర్తించి సేవామిత్రా అవార్డు ఇవ్వడం నాపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజంలో సేవా మానవ బంధాలు మెరుగవుతాయని అన్నారు.

# బీజేపీ పార్టీకి సిరిపాటి వేణు రాజీనామా



**హుజూరాబాద్, ఏప్రిల్ 20 ( జనం సాక్షి ) :**భారతీయ జనతా పార్టీ పట్టణ దళిత మోర్చా ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరిపాటి వేణు బీజేపీ పార్టీకి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తి గత కారణాల వలన బీజేపీ పార్టీ సభ్యత్వానికి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు, ఈ రాజీనామా పత్రాన్ని జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి అందజేసినట్లు తెలిపారు. ఇంత కాలం బీజేపీ పార్టీలో తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగానే కొనసాగుతానని వేణు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**ముత్తారం (జనంసాక్షి )**ముత్తారం మండల కేంద్రానికి చెందిన కళ్యాణపు రాయమల్లు కుమారుడు కళ్యాణపు లక్ష్మీనారాయణ మొదటి వర్ధంతి కార్యక్రమానికి శనివారం రోజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, నాయకులు కోల విజయ్, కొండల్ రెడ్డి, లక్కం ప్రభాకర్, వెలమరెడ్డి సంజీవ రెడ్డి,రామ్ రాజయ్య తదితరులున్నారు.


# పుస్తె మట్టెలు వితరణ చేసిన ఎంపీపీ శరత్ రావు



**ముస్తాబాద్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కమ్మరపెల్లి పద్మ కీ"శే "నర్సయ్య కూతురూ పూజ వివాహం రేపు ఉన్నందునా వారి ఇంటికి వెళ్లి పుస్తె-మట్టెలు వితరణ చేసిన ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు . ఈ పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాటాకర్ల ప్రభాకర్ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ గారు,గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లూరి సంతోష్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు వంగూరి దిలీప్ రజక సంఘం మండల అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు బుర్ర సంతోష్ కాసులువదా శ్రీనివాస్ చెక్కపెల్లి వెంకటేష్ మెరుగు వెంకటేష్ తదితరులు అందించారు.ఎంపీపీ జనగామ శరత్ రావు గారి మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారుబడుగు బలహీన వర్గాల వారికి.బిఆర్ఎస్ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎంపీపీ జనగామ శరత్ రావు తెలిపారు

# ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ నా మినేషన్ లో

# పాల్గొన్న ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 20 ( జనం సాక్షి)**నామినేషన్ వేస్తున్న సందర్భంగా ముసా _బాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కరీం నగర్ లో ఎంపీపీ జనగామ శరత్ రావు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటి వెంకట నర్సింగ రావు ,మాజీ సర్పంచ్ లు గాడిచెర్ల దేవయ్య ,సడిమేల ఎల్లం నల్ల నర్సయ్య .

## ఈనెల 22న ముగియనున్న పాలిసెట్ దరఖాస్తు గడువు




**వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 20 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశా లలో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు గడువు ఈనెల 22తో ముగుస్తుందని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు, 2024 పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు అర్హులని, వచ్చే నెల మే 24న పాలీసెట్ అర్హత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ మీడియట్ ద్వారా ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకంటే పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులలో ప్రాక్టికల్ పరిజ్ఞానం భావవ్యక్తీకరణ నైపుణ్యాలు ఎక్కువగా ఉండటం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 420 సీట్ల గాను సివిల్ ఇంజనీరింగ్ డిప్లమా లో 120, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ విభాగంలో 120, మెకానికల్ 60, టెక్స్టైల్ 60, కంప్యూటర్ కమర్షియల్ ప్రాక్టీస్ విభాగంలో 60 ఉన్నాయని తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశాలు పాలిసెట్ ద్వారా జరుగుతాయని, సిరిసిల్లలోని విద్యార్థినీ విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఎంపీగా బండి సంజయ్ ని గెలిపించాలంటూ ప్రచారం



**వేములవాడ గ్రామీణం ఏప్రిల్ 20 (జనంసాక్షి):** వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామీణ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి పేర్కొన్నారు. వేములవాడ గ్రామీణ మండలం వట్టెంల గ్రామంలో శనివారం 'ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్' అనే నినాదంతో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని, బండి సంజయ్ అత్యధిక మెజారిటీతో గెలిపించి 'అబ్కి బార్ 400' అనే నినాదంతో నరేంద్ర మోడీకి బహుమతిగా అందజేయాలని ఆయన కోరారు. అనంతరం వారికి మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎగుర్ల అనిల్, ప్రధాన కార్యదర్శి ముష్కం సంజీవ్, బోగోజు అరుణ్, చంద్రశేఖర్, వెంకటేష్, మనీ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు దూర విద్య విద్యార్థి పరిచయ సమావేశం




**ఏప్రిల్ 20 (జనంసాక్షి):** డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఈ ఆదివారం ఉదయం 10 గంటలకు పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక అగ్రహారం డిగ్రీ కళాశాలలోని అభ్యసక సహాయ కేంద్రం (173) కోఆర్డినేటర్ డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ కార్యకలాపాలతో పాటు విద్యార్థులకు తరగతులు, సిలబస్, మోడల్ పేపర్లు, పరీక్షలు, ప్రాక్టికల్స్ నిర్వహణ తదితర వివరాలను తెలియజేస్తామని ఆయన తెలిపారు. యూనివర్సిటీ యూట్యూబ్, వెబ్, రేడియో ఛానెల్ తో పాటు వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సేవలు గురించి సవివరంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. విద్యార్థులందరూ తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు.

## నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత



**మంథని, (జనంసాక్షి) :** వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోని పలు వార్డుల్లో ఆమె ఆకస్మిక తనిఖీ చేసి పరిసర ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డు స్మశాన వాటిక పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఆమె వెంట ఎం పీ ఓ ఆరిఫ్, పంచాయతీ కార్యదర్శి డి మౌనిక,,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మకథ పాట వీడియో పోస్టర్ ఆవిష్కరణ

### కళాకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది

### కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి సదానందం,దొడ్డ బాలాజీ




**ముత్తారం(జనంసాక్షి)** ముత్తారం మండలం అడవిశ్రీ రాంపూర్ గ్రామనికి చెందిన కొలిపాక శ్రీకాంత్ ఒక తల్లి తన పిల్లల కోసం కష్టసుఖాలు అవమానాలు భరిస్తూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ తలిపడే బాధలను వివరిస్తూ రచించిన అమ్మ కథ వీడియో పాటను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ చేతుల మీదుగా శనివారం రోజు మం డల కేంద్రంలోని కాసర్ల గడ్డ సమీపంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ అడవి శ్రీరాంపూర్ గ్రామం కళాకారులకు పుట్టిన ఇల్లు వలెనని అన్నారు. గ్రామంలో వందల సంఖ్యలో కళాకారులు ఉన్న గ్రామమని ఈ గ్రామం నుండి సినిమా పాటలు పాడిన చరిత్ర ఉందని తెలిపారు. నూతనంగా గ్రామానికి చెందిన యువకుడు అమ్మ కథపై పాట రాసి చిత్రీకరణ చేసి అమ్మ గొప్పతనాన్ని వివరించడం గొప్ప విషయమని అని అన్నారు. గ్రామంలోని యువతి యువకులు కథ, రాసి ఆ కథను వీడియో చిత్రికరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇలాంటి పాటలు కథనాలను మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి సోషల్ మీడియా ద్వారా గుర్తింపు సాధించాలని కళాకారుల కళాకారుల కళా నైపుణ్యానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచ్ తూటీ రజిత రఫీ, పెద్దపల్లి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మండల మైనార్టీ అధ్యక్షుడు వాజిద్ పాషా, మండల కిసాన్ సెల్ ఇన్చార్జ్ కోల విజయ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ ఆలయాలకు కొత్త శోభ

### కాల్వ సదాశివరెడ్డి దాతృత్వంతో 13 ఫీట్ల విగ్రహం ఏర్పాటు

### దాతను అభినందిస్తున్న అర్చకులు, భక్తులు, గ్రామస్తులు



**హుజూరాబాద్, ఏప్రిల్ 20 ( జనం సాక్షి ) :**హుజూ రాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గల ఆంజనే యస్వా మి దేవాలయానికి విశిష్టత ఉంది. ఇక్కడి హనుమాన్ దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. అయితే ఇటీవల ఇదే గ్రామానికి చెందిన కాల్వ సదాశివ రెడ్డి కుటుంబ సభ్యుల దాతృత్వంతో ఏర్పాటు చేసిన ఆభయాంనేయస్వామి విగ్రహా ప్రతిష్ఠతో రామాలయం, హనుమాన్ దేవాలయాలకు కొత్త శోభ సంతరించుకుంది. కీఎఎశేఎఎ కాల్వ (గుడిపాటి) రాజి రెడ్డి పేరున సతీమణి సుమతి, కుమారుడు కాల్వ సదాశివరెడ్డి స్వరూప దంపతులు రూ. లక్షా 65 వేలతో 13 ఫీట్ల ఎత్తుతో ఆభయాంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయగా ఇటీవల శ్రీసీతారాముల కళ్యాణం సందర్భంగా విగ్రహా ఆవిష్కరణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. ఈ సందర్భంగా కాల్వ సదాశివరెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ ధర్మకర్త, ప్రధాన అర్చకులు ఉదయమర్రి కృష్ణమూర్తిశర్మ, అర్చకులు శ్రీమాన్ వెంకటాచార్యులతో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు

## అక్రమ వే బ్రిడ్జి నిర్మాణం పై ఆర్డీవో కు ఫిర్యాదు



**మంథని, (జనంసాక్షి) :** మానేరు పరివాహకా ప్రాంతంలో ఉన్నటువంటి ఇసుక రీచులు ఇసుక డంపులు ఇసుక కుప్పలు తెప్పలుగా ఎక్కడ ఉంటావో ఎక్కడ అయితే అక్కడ లారీలకు లోడింగ్ చేస్తున్నారో అక్కడనే వేబ్రీడ్జ్ కాంటలు ఏర్పాటు చేసి ఇసుక రవాణా చేస్తున్న లారీలను అక్కడనే వేయింగ్ చెయ్యాలి.. ప్రభుత్వ ఆదేశాలు కూడయున్నవి.. అట్టి నిబంధనలను పాతర పెట్టినా ప్రభుత్వ అధికారులు.. ఎక్కడ పడితే అక్కడ ఆర్ అండ్ బి రహదారుల అనుకోని ప్రైవేట్ ముఠా డబ్బులు సంపాదనే దెయ్యంగా అధికార ముసుగులో రాజకీయ పలుకుబడితో వేబ్రీడ్జ్ కాంటలు ఇష్టానుసారంగా ఏర్పాట్లు చేస్తున్నారు.. ముఠా ధనార్జనకు రహదారిపై వెళ్తున్న వాహన దారులకు మరియు ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది.. పై విషయం పైన ప్రభుత్వ అధికారులు ఆలోచన చెయ్యాలి.. నాయకుల అడుగులకు మడుగులు ఒత్తే ఆలోచనలో కాకుండా ప్రజల కు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరుతూ ఖమ్మం పల్లి తాజా మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ శనివారం మంథని ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

## లైంగిక వేధింపుల బాధితులకు నష్ట పరిహారం చెక్కుల పంపిణీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా జడ్జి చైర్ పర్సన్ శ్రీదేవి చేతుల మీదుగా లైంగికంగా వేధింపబడ్డ బాలికలకు నష్ట పరిహారం కింద 3,00,000 మరియు 2,00,000 ఫిక్స్డ్ డిపాజిట్ చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. వివరాలకు వెళితే సుప్రీం కోర్ట్ ఆదేశాను సారం సెక్షన్ 357 ఏ బాధితుల పరిహారం కింద పిల్లలపై లైంగిక వేధింపులు పి ఓ సి ఎస్ ఓ చట్టం కింద నమోదైన కేసులకు ఈ పరిహారం కింద నష్ట పరిహారాన్ని జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం బాధితులకి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ లాల్ సింగ్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి నాగరాణి పాల్గొన్నారు.

## ఇసుక లారీని పట్టికున్న పోలీసులు



**ముత్తారం(జనంసాక్షి )**మండలం సీతంపేట గ్రామం నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకున్నట్టు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంపల్లి గ్రామంలోని మానేరు వాగు నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను సీతంపెటకు తరలించి గ్రామ శివారులో డంపు చేసి అక్కడ నుండి జేసిబి ద్వారా లారీలలో లోడ్ చేసి తరలిస్తున్నట్టు తెలిపారు. శనివారం ఉదయం సీతంపేట కు చెందిన పులిపాక మహేష్ అనే వ్యక్తి ఎపి 36 టిబి 3969 నెంబర్ గల తన లారిలో ఇసుకను నింపి తరలిస్తున్నారనే సమాచారం మేరకు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. అదే విదంగా మానేరు పరివాహక గ్రామాలలో సైతం రాత్రి వేళల్లో ఇసుక డంపు చేసి తరలి స్తున్నట్టు సమాచారం ఉందని అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.